# ఆటవెలది

వి.వి.బి. రామారావు

—"మీరు అమెరికానుంచి వచ్చినట్టు మీరు ఫోన్ చేసేవరకు నాకు తెలియనే తెలియదు.... చాలాకంగారుగా మాటాడారు............ ఏమిటీ విశేషాలు ?"

రావ్‌జీ కుర్చీలోనుంచి ముందుకువంగి అడిగాడు.

అతని కెదురుగాకూర్చున్న విశ్వమూర్తి ముఖం తెల్లగాపాలిపోయివుంది. మనిషిచాలా రోజులనుంచి నిద్రలేనట్టు కళ్ళు లోతుకిపోయి నీరసంగావున్నాడు

మూర్తి రావ్‌జీ ప్రశ్నకి సమాధానంఎక్కడనుంచి ప్రారంభించాలాఅని ఆలోచిస్తున్నాడు.

రావ్‌జీ మళ్ళీ కుర్చీలో వెనక్కి జేరగిలబడి కూచున్నాడు.

ఒక సంవత్సరంపాటు అమెరికాలో పర్యటించివచ్చిన మూర్తి ఇలావుండడానికి కారణం ఏమైవుంటుంది ?

"వాట్ విల్ యూ హేవ్ ?" అన్నాడు రావ్‌జీ బెల్ బటన్ నొక్కుతూ.

బయటగదిలోంచి పనివాడు వచ్చాడు

"మరేం అనుకోకపోతే....నాదగ్గరే...." జేబులోనుంచి సీసాతీశాడు మూర్తి.

పనివాడు మెల్లగా బయటకుజారుకున్నాడు.

"నేను రేషనలిస్టుని...." అంటూ మొదలెట్టబోయాడు మూర్తి. అతనిగొంతు పూడుకుపోయింది

రావ్‌జీ మాటాడలేదు.

"నేను దయ్యాన్ని చూశాను...."

"............"

"వ్యాపారం ఇక్కడవదిలేసి దేశాలంబడి తిరగడం నేనుచేసిన పొరపాటేమో ?"

"ఇది మీ బ్రాండ్ కదూ ?" సిగరెట్టుపెట్టె మూర్తి ముందుంచాడు రావ్‌జీ.

"రమానాథ్ మీకు తెలుసా ?"

"ఒక్కసారి కలిశాను...." అంతకంటె రావ్‌జీ ఏంచెప్పదలచుకోలేదు.

"క్షమించాలి రావ్‌జీగారూ .. నేను చెయ్యకూడనిపని చేశాను......... పెర్‌హేప్స్ దేర్ ఆర్ గోస్ట్స్"—ఆర్ ని ఒత్తిపలికాడు మూర్తి.

"దయ్యాలనుకోబడ్డవాటిని దయ్యాలుకాదని ఋజువుచేసినవాళ్ళుకూడా దయ్యాలు లేవని చెప్పలేదు.... ఆమేరకు మీరుచెప్పినది సబబే!"

"రావ్‌జీ! మీరు నాకు ఆంతరంగికులు .. నా సమస్య చిత్రమైన సమస్య.... కోర్టు వ్యవహారంకాదు.... మీమీద నమ్మకంతోవచ్చాను.... నాకు సహాయం చెయ్యాలి.... ఇది నా జీవితానికే ముప్పుతెచ్చే సమస్యగా పరిణమిస్తోంది.... మీరేం అనుకోకపోతే...." మళ్ళీ సీసా మూత తెరిచాడు....

అతని చేతులు వణుకుతున్నాయి.

"సోడా ?"

"అక్కరలేదు.... నాకు అందమైన, అనుకూలవతియైన భార్యవుంది. ఆమె మంచితనమే నా పతనానికి కారణమేమో !"

—రావ్‌జీ గొంతు సవరించుకున్నాడు.... తను తాగి ఏదో వాగుతున్నభావం కల్పించాలనుకున్న మూర్తి గబగబా చెప్పడం ప్రారంభించాడు

"మీతో చాలా విషయాలు చెప్పాలని వచ్చాను. కేవలం లాయరుగానే కాకుండా నా శ్రేయోభిలాషిగా మీరు నాకు సహాయం చెయ్యాలి. మనిషిగా నన్ను ఆదుకోవాలి...."

"క్లయింటుల క్షేమంచూడడం నా వృత్తి.. విధి.... అమాయకులను రక్షించడం నాబాధ్యత. స్నేహితులను ఆదుకోవడం నా వ్యక్తిగత కర్తవ్యం.... మీరు నాకు పదేళ్ళుగా తెలుసు.... చాలా లావాదేవీలు మీ పక్షాన వాదించాను.... మిమ్మల్ని ...."

"అలా ధైర్యం చెబుతారన్న విశ్వాసంతోనే మీదగ్గరకొచ్చాను. కామాక్షి మీకు తెలియదు. అది నా డ్రయివరు చెల్లెలు ... అది నాకు, రమానాథ్‌కి కూడా .. "

మూర్తి మాటలకోసం తడబడుతూ రావ్‌జీ వంకచూసి తలదించుకున్నాడు.

"బోధపడింది... చెప్పండి"

"రమానాథ్ స్త్రీ సుఖానికి అర్హుడుకాదు.... కాని నేను కామాక్షి.. వాడొక వయ్యూర్.. చెయ్యలేనిది చూసి ఆనందించేవాడు ...అలాగే తృప్తి పడేవాడు.... నేను వెళ్ళిన ఆరువారాలకి ఆమె గర్భవతి అన్నవిషయం తెలుసుకుని రమానాథ్ కంగారుపడిపోయాడట ఆమెకు ఎలాగో ధైర్యం చెప్పాడట. ఆమె ఏడ్చి ఏడ్చి.... వాడి తృప్తికోసం వాడితో...."

"గో ఎహెడ్! ఐ అండర్‌స్టాండ్ !"

"ఒకరోజున ఉరిపోసుకుందట బయటకు పొక్కనియ్యకుండా దాని శవాన్ని మా పెరట్లో పూడ్చిపెట్టించాడట ... నేను వచ్చాక చెప్పాడు"

"రమానాథ్‌కి పెళ్ళికాలేదా ?"

అయింది...."

"ఆమె"

"ఏంచేస్తుంది.... ధనవంతుల పిల్ల అతన్ని వదిలిపెట్టి వెళ్ళిపోయింది"

"మరి మీ డ్రయివర్ ?"

"కామాక్షి ఎవడితోనో లేచిపోయిందని వాడిని భ్రమింపచేసి వాడికి వ్యాపారం చేసుకోడానికి డబ్బు ఇచ్చి బెజవాడ పంపేశాడు రమానాథ్. ఇప్పుడు ఆ డ్రయివర్ ఓ వ్యాపారస్తుడు వాడిదగ్గర ఆరు టాక్సీలు ఉన్నాయట"

"కామాక్షి చావుగురించి రమానాథ్ మీకు అబద్ధం చెప్పివుంటే?"

"మొదటి విషయం—వాడికీ నాకూ రహస్యాలులేవు. నా విషయమంతా వాడికి తెలుసు. వాడివిషయం నాకు క్షుణ్ణంగాతెలుసు.

ఆరవుతుండగా రావ్‌జీ ఆయనతోపాటు ఓ పాతికేళ్ళ అమ్మాయి విశ్వమూర్తి ఇంటికి వెళ్ళారు. డ్రాయింగ్ రూమ్‌లోనే మూర్తిభార్య కనపడింది. ఆమెనుచూసి ఇద్దరూ ఓ క్షణం అలా వుండిపోయారు. అంత అందమైన భార్యవుండగా.... డ్రైవర్ చెల్లెలు కామాక్షి.... ?



మరో విషయం.... కామాక్షి అస్థిపంజరం మా పెరట్లో బయటపడింది. వెనక పునాదులు తీస్తున్నాను మరో నాలుగు గదులు వేయిద్దామని.... అది బయటపడకపూర్వమే చెప్పాడు కామాక్షిని అక్కడ పాతిపెట్టించినట్టు.... అంతేకాదు.... ఈమధ్య కొన్నిరోజులుగా కామాక్షి కనబడుతోంది.... అదే దయ్యంరూపంలో.... గర్భిణీగా బలవంతం చావుచచ్చింది. దానికికారణం నేను. దయ్యాన్నంటే నేనునమ్మనుకాని.... చేజేతులా కళ్ళు తెరుచుకున్నా నన్న అహంభావంతో చేసిన పాపం సంగతేమిటి? నేను రేషనలిస్ట్‌నికావచ్చు. కాని మనసు పెట్టేబాధ.... రమానాధ్‌తో చెబితే దయ్యమేమిటి? నీ మనసే నిన్ను అలాహింసిస్తోందని మనస్తత్వవేత్తలా నన్ను మరోలా పొడిచిచంపుతున్నాడు. వాడికి గుండెజబ్బు.... పదేపదే నా సమస్య వాడితో చెప్పడానికీలేదు. వాడికి కామాక్షిలాంటి మనుషులు చాలామంది వున్నారు. వృత్తపుణ్యానికి డబ్బులిస్తే ఏ వేశ్య ముందుకురాదు?...."

"దట్సాల్‌రైట్.... పెరట్లో శవం కనపడి ఎన్నాళ్ళైంది"

"నేనువచ్చిమూడునెలలైంది.... రామానాథ్ నేను రాగానే ఈవిషయం నాకుచెప్పాడు.... నేను పునాదులువేయడం మొదలై రెండునెలలైంది.... .... ఈశవం బయటపడడమూ, అది నలుగురికీపొక్కడమూజరిగినాలుగువారాలై అది పనివాళ్ళు పరుగుపరుగున వచ్చారు.... ఆ జుట్టు కామాక్షిదే—అనుమానంలేదు.... ఈ ఇల్లు మా తాతగారు కట్టించినది.... పెరట్లో శవం ..."

"శవం ?"

"కాదు-అస్థిపంజరం.... పనివాళ్ళు తక్కున పనిమానేశారు.... మరో జట్టును పెట్టాడు కంట్రాక్టర్ .... అందులో ఒకకూలిమనిషికి మతిభ్రమ వచ్చింది.... నేనే ఎలాగో డాక్టరుదగ్గరకు పంపి .... మరో పనికుర్రవాడు జడుసుకుని మంచం పట్టి పోయాడు. పనిఆగిపోయింది. కంట్రాక్టరు మరోజటును కుదర్చడం అంతతేలికైన పనికాదంటున్నాడు. పోలీసులవరకూపోయింది వ్యవహారం. అయితే నావలుకుబడిని వుపయోగించి ఇదిబయటకురాకుండా జాగ్రత్తపడుతున్నాను. "దయ్యంవిషయంనాభార్యకు తెలిసింది. కామాక్షి విషయంకూడా తెలుస్తుందేమోనని హడిలిపోతున్నాను. ఇన్‌కమ్‌టాక్స్ రెయిడ్ ఒకటివచ్చింది పులిమీద పుట్రలా.... ఈహడావుడిలో దయ్యం బెడద.... నాకుమనసు స్థిమితముగా వుండడంలేదు .... .... నన్నుచూస్తే నాకే అసహ్యంవేస్తోంది.... నేను హత్యచేసి విదేశాలకి పర్యటనంటూవెళ్ళానని వదంతివచ్చేస్తోంది.... అన్నిదిక్కులనుంచీ మంటలు.... నేను బయటపడడంఎలా?.... రమానాధ్ నేనూ ఆమెతో .... నాకు మతిపోతోంది ..."

"పోలీసులు కేసేమైనా నమోదుచేశారా ?"

"లేదు. రమానాధ్ ధర్మమాఅంటూ అర్ధరాత్రి అస్థిపంజరాన్ని తరలించేశాం.... .... కాని దయ్యం...."

"దయ్యం విషయం విదానంగాచెప్పండి" రావ్‌జీ చేతులుకట్టుకునికూర్చుని జాగ్రత్తగా వింటున్నాడు

"ఆ శవం బయటపడ్డ దగ్గరనుంచి...."

"శవమా, అస్థిపంజరమా...."

"సారీ, అస్థిపంజరం !"

"ఆల్‌రైట్, చెప్పండి"

"ఆరోజు నాకు నిద్రపట్టలేదు గదిలో నా భార్య నిద్రపోతోంది. టెర్రెస్‌మీదకి వచ్చాను. టెర్రెస్‌మీద నుంచి పునాదులవంక చూస్తూ నుంచున్నాను. మసక మసకగా వెన్నెల కాస్తోంది. ఆ వెలుగులో తెల్లటి చీరతో.... నా గదివంకే చూస్తోంది కామాక్షి.... గాజులు గలగలమన్నాయి.... దయ్యాల్లో నాకు నమ్మకం లేదు. దయ్యం అంటే గడగడ వణికే మనిషిని కాదు. మెల్లగా కిందకు వెళ్ళాను. నా అలికిడి వినగానే మెల్లగా పక్కకు నడచిపోసాగింది. ఒక్కక్షణం నేను ఆగాను ఘుప్పుమని ఏదో సువాసన.... కాలి అందెల చప్పుడు.... ఔట్‌హవుస్ ప్రాంతంలో అదృశ్యమైపోయింది.



## యమలీవ్

"రాత్రి నా కోసం యమభటులు వచ్చారోయ్, నన్ను తీసికెళ్ళడానికి...." అన్నాడు, ఆత్మారావు, ఆనందరావుతో.

"మరి మీరేమన్నారు ?" అడిగాడు ఆనందరావు.

"ఓ నెలరోజులు లీవ్ కావాలన్నా...."

"ఎందుకు?"

"ఈలోగా పుణ్యంచేసి స్వర్గానికి వెళ్ళడానికి...." చెప్పాడు ఆత్మారావు.

—ఎస్. ఇమాం (ఉలవపాడు)

నేను తెల్లబోయాను. కాసేపు అక్కడే నుంచుని గదిలోకి వెళ్ళిపోయాను

ఆరాత్రి నాకు నిద్రపట్టలేదు మళ్ళీ టెర్రెస్ మీదకువచ్చి పచార్లు ప్రారంభించాను. దయ్యం మరి కనబడలేదు.

"మరికామాక్షి .... అదే కామినీ పిశాచం.... కనబడలేదా ?"

"మరునటిరోజు చిన్నగా నవ్వు వినబడింది. అలా రోజూ ఏదో శబ్దం వినబడడం, సువాసన రావడం.... అడపాతడపా కామాక్షి కనపడుతూనే వుంది. ఓరోజు రాత్రికి రాత్రి నాలో ఆవేశం వచ్చింది.... ఎవరైనా నన్ను ఆటపట్టిస్తున్నారేమో ! ఓ కేబుల్ వైర్‌కొని ఓ గంటలో మూడు లైట్లు ఏర్పాటు చేశాను వాటి స్విచ్చి టెర్రెస్‌మీదే వుంచాను పనివాళ్ళు పనికి రావడం మానేశారు సిమ్మెంటు లేక పని ఆగిపోయిందని అందరూ అనుకుంటారని సరిపుచ్చుకున్నాను ఆ రాత్రి పన్నెండు ప్రాంతంలో, కామాక్షి సాక్షాత్కరించింది.... అవే పరిమళాలు.... అవే గలగలలు ... అదే నవ్వు....

వెంటనే లైటువేశాను కామాక్షి ఎదురుగా నుంచుంది. మెటు దిగి పరుగుపరుగున ఆమె వంకి పరిగెత్తాను చేతిలో రివాల్వర్ .... గురి


తెలుగునాట ప్రగతిశీల మేధావిగా, మహా రచయితగా, సాహిత్యోద్యమశీలిగా, తెలుగువాళ్ళ ఆధునిక సంస్కృతీ పురోగమనానికి జీవితపర్యంతం కృషి చేసిన

కొడవటిగంటి కుటుంబరావుగారి ఏరికూర్చిన నవలలు

# "కుటుంబరావు సాహిత్యం"

సంపాదకుడు : కేతు విశ్వనాథరెడ్డి

జనవరి 1, 1982 నాటికి వెలువడనున్న మొదటి సంపుటంలో

నవలలు : వారసత్వం, ఎండమావులు, ఐశ్వర్యం.

కథలు : బ్రహ్మరాక్షసులు, కులంగాడి అంత్యక్రియలు, లాభాలుగాడి మరణం, దైవాధీనపు జీవితం, బ్రతక నేర్చినవాడు, పైకివచ్చినవాడు, శీల పరిశీలన, అద్దెకొంప, సద్యోగం, దాలిగుంటలో కుక్కలు, ట్యూటర్, షావుకారు సుబ్బయ్య, స్వతంత్రంపాట్లు, మనుషులకుగల స్వేచ్ఛ, మహా యిల్లాలు, మనము-మేము, పీడకథ, కరువొచ్చింది, అంతరాత్మ, నిరుద్యోగం.

గల్పికలు : ధనలక్ష్మి నేరం, పందికొక్కులు, ఫారిన్ కొలాబరేషన్, ఉద్ధరింపు రాజాగారి తలనొప్పి, ఎన్నికల ప్రచారం, విప్లవ మేధావి, గుర్రాలు, ఆర్థిక నైపుణ్యం, ధర్మయుద్ధం, చదరంగం.

నాటికలు : నడమంత్రపు సిరి మొదలయినవి

ఫీచర్లు : చోర భయం, మనిషి భయం, కార్మిక భయం.

సైజు : 1/8 డెమ్మీ   పేజీలు : 400   వెల : రు. 25

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

చంద్రం బిల్డింగ్స్, విజయవాడ—520004



నిశ్శబ్దం

వీధి వీధంతా గొడవచేసే గయ్యాళి గంగమ్మ ఎవరితోనూ మాట్లాడటం మానేసింది. అందరికీ ఆశ్చర్యం కలిగింది.

ఓరోజు అంతా వెళ్ళి భర్త శంకరాన్ని అడిగారు.

"మరేంలేదు, పెద్ద పెద్ద శబ్దాలువచ్చే ఫ్యాక్టరీలమీద శత్రు విమానాలు బాంబులు వేస్తాయని రేడియోలో వింది. అంతే," చెప్పాడు శంకరం.

—పి. సుబ్రహ్మణ్యం (నెల్లూరు)

చూసి కాల్చాను. నాలుగు రౌండ్లు కాల్చాను పెద్ద పెట్టున నవ్వి అదృశ్యమైపోయింది".

"నో. నో! అదిసరియైన పద్ధతికాదు అది ఎవరో మనిషే అయివుంటే మీ రివాల్వర్ దెబ్బకి చనిపోతే హత్యానేరం మీమీదకు వస్తుంది. దయ్యాన్ని తుపాకీతో ఎప్పుడూ వేటాడకూడదు. నెవర్ డూ ఇట్ ఎగైన్"

"దయ్యమే అయితే దాన్ని రివాల్వర్ ఏం చెయ్యలేదుగదా. మనిషే అలా వేషంవేస్తే చంపడానికి నేను సందేహించను. ఆతరువాత ఏమైనా కానివ్వండి".

"మీరు ఫిక్స్‌చేసినలైట్లు ఇంకాఅలాగే వున్నాయా"

"వున్నాయి"

"మీభార్యకి ఈవృత్తాంతం తెలుసా?"

"దయ్యం విషయమే తెలుసు.... కామాక్షి విషయంతెలియదు.... ఏపరిస్థితులలోనూతెలియ కూడదు.... నాభార్య చాలాపిరికిమనిషి.... నన్ను టెర్రెస్‌మీదకి వెళ్ళవద్దంటోంది"

"మరి రమానాథ్?"

"ప్రస్తుతం ఓ పదిరోజులనుంచి వాడు ఊళ్ళోలేడు"

"మీ ఇంట్లో ఇంకెవరుంటున్నారు?"

"నేనూ, మాఆవిడ.... మా ఇద్దరు పిల్లలు ... అమ్మాయి టెన్త్-అబ్బాయి ఎయిత్ చదువు తున్నారు"

"వాళ్ళకెవరికీ ఈగొడవ తెలియదా?"

"పిల్లలకి తెలియదు"

"పనివాళ్ళు?"


'క్లాసులు ప్రారంభమయినవి'

**1982 ఫిబ్రవరి 20, 21 తేదీలలో**

6వ తరగతిలోనికి ప్రవేశ పరీక్షలు జరుగును.

# సైనిక స్కూలు

**కోరుకొండ, (ఎ. పి.)**

★ బాలుర వయస్సు 1982 జూలై 1వ తేదీనాటికి 10-12 సంవత్సరముల మధ్య నుండవలెను డిఫెన్సులోని, ఎక్సు సర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషనులు కలవు.

★ కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి చక్కటి హాస్టల్సు వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం లలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యా సంస్థ.

ఫోన్ : 22084



## శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యా సంస్థ)

లలితానందనగర్, రింగ్‌రోడ్, గుంటూరు-522006

బ్రాంచి : దాసరివారివీధి, (కనకదుర్గాటాకీసు ఎదురువీధి)

విజయవాడ-2

ప్రతి సంవత్సరము అత్యుత్తమ ఫలితాలకు, సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము.

**ఇంగ్లీషు, తెలుగు మీడియంలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు క్లాసులు కలవు.**

★ P.E.T. లు, హాస్టలు వార్డెనులు కావలెను.

"ఒక్కడే వున్నాడు. చాలా రోజులుగా వుంటున్నాడు నమ్మకస్తుడు ...నాకూ కామాక్షికీ, నాకూ రమానాధ్‌కీ ...మా ముగ్గురిలో ఎవరికి ఎవరితో ఎలాటి సంబంధంవుందే వాడికి క్షుణ్ణంగా తెలుసు.... కాని వాడూ కామాక్షి ఎవడితోనో లేచిపోయిందనే అనుకుంటున్నాడు వాడివల్ల నాకేం ఇబ్బందికలగదు.... నేనంటే వాడికి గొప్ప ఎడ్మిరేషన్"

మీఇంటికి ఓ సారివచ్చి నాలుగూ చూస్తా.... సాయంకాలం ఐదున్నర ప్రాంతంలో... ఇంతకీ మీ ఉద్దేశ్యంలో...."

"అది దయ్యమే.... లేకపోతే నా రివాల్వర్ గుళ్ళనుండి తప్పించుకోలేదు"

"కామాక్షిని మీకు అంతగా గుర్తుందా?"

"కొన్నేళ్ళు మంచంపంచుకున్న మనిషి"

"అదినిజంగా దయ్యమేఅయితే నేనేం చెయ్యగలను? ఏంచెయ్యమంటారు?"

"అది దయ్యంకాదని ఋజువుచెయ్యాలి లేకపోతే నేను భూతవైద్యుడిదగ్గరకు వెళతాను దానికి మీసహాయం అవసరం"

నేనుచేసేదిలాయర్ వృత్తి నాదగ్గరకురమ్మని ఎవరు సూచించారు? రమానాధ్ పంపాడ నాదగ్గరకు?"

"నో నో! నాకు మాఆవిడ చెప్పింది"

"మీ ఆవిడా?"

"వాళ్ళ పుట్టింట్లో...దయ్యం కొడదని. చాలా సంవత్సరాల క్రిందట.... మీరు వదలగొట్టారటగా.... నేను మామయ్యగారికి నిన్ననే ట్రంక్ కాల్‌చేసి కనుక్కున్నా....మీగురించిచెప్పారు"

"మీ అత్తవారిది అమలాపురమా?"

"అవును"

"మీకు రైఫిల్ షూటింగ్ వచ్చా?"

"ఎన్‌సిసిలో నేర్చుకున్నాను ముందు....ఆ తరువాత కూడా రెగ్యులర్‌గా ప్రాక్టీస్‌చేస్తూ వచ్చాను. నాకు గన్ లైసెన్స్-రివాల్వర్ లైసెన్స్ రెండూ వున్నాయి"

"గన్‌తో కాల్చారా? రివాల్వర్‌తో కాల్చారా ఆరోజు?"

"రివాల్వర్‌తో"

"సరే సాయంకాలం వస్తాను ....ఐదున్నర తరవాత. రమానాధ్ ఎప్పుడు ఊరునుంచి వస్తాడు?"

"ఓ నాలుగైదు రోజుల్లో తిరిగిరావచ్చు"

"నేను నిజంగా మీకు సాయంచెయ్యగలిగేదీ లేనిదీ మీ ఇంటికి వచ్చాక చెబుతాను...." రావ్‌జీ లేచినుంచున్నాడు.


తొలి నవలతోనే పాఠకలోకంలో అసాధారణ సంచలనం సృష్టించి అగ్రశ్రేణికి చేరుకున్న లక్ష్మి విశిష్ట రచనలు




20.00 15.00

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్. విజయవాడ-520 002




### బోర్డు

అది ఒక నాస్తిక సంఘం కార్యాలయం

ఆ కార్యాలయంపై బోర్డు ఇలా వుంది.

"శ్రీ ఉమామహేశ్వర శ్రీనివాస నాస్తిక సంఘం"

-జి. ఎమ్. వర్మ (నరసరావుపేట)

మూర్తి మెల్లగాలేచి "తప్పకుండా రండి" అనిచెప్పి మెల్లగా వెళ్ళిపోయాడు

—ఆరవుతుండగా రావ్‌జీ ఆయనతోపాటు ఓ పాతికేళ్ళ అమ్మాయి విశ్వమూర్తి ఇంటికి వెళ్ళారు. డ్రాయింగ్ రూమ్‌లోనే మూర్తిభార్య కనపడింది. ఆమెనుచూసి ఇద్దరూ ఓ క్షణం అలా వుండిపోయారు.

-అంత అందమైనభార్యవుండగా.. డ్రైవర్ చెల్లెలు కామాక్షి.... మనుషుల మనస్తత్వాలకి ఎవరు బాధ్యులు? వాళ్ళేకాదేమో! కొన్ని పరిస్థితుల్లో.... చదువూ సంస్కారం ఏమవుతాయి?

రావ్‌జీ ఆలోచన విరమించాడు.

బయట కారు ఆగడంచూసి ఓ క్షణం తరువాత కిందకు వచ్చాడు మూర్తి.

"మేడమీద మాట్లాడుకుందాం" అంటూ ఇద్దరినీ మేడమీదకు తీసుకువెళ్ళిపోయాడు.

"ఈమె?"

"నా కజిన్ వసుంధర. మై డియరెస్ట్ ఫ్రెండ్...."

వసుంధరకి దోవలో జరిగిన విషయం వివరిస్తూ రావ్‌జీ తన మనస్సులోని సందేహాలన్నిటినీ వివరించాడు.

రమానాధ్ ఊరునుంచి వెళ్ళిపోయాడు. ఎందుకని?

రమానాధ్‌ని నమ్మకూడని వరకు నమ్ముతున్నాడు మూర్తి! రమానాధ్ తనూ చేసిన హత్యని నెమ్మదిగా, తెలివిగా మూర్తి మీదకు నెట్టుతున్నాడా?

బయట పడిన అస్థిపంజరం ఎవరిది? నిజంగా కామాక్షి చనిపోయిందా? మూర్తి రమానాధ్ గురించి చెప్పిన విషయాలు నిజ



### కనపడ్డంలేదు

కామందు కామయ్య, పాలేరు సీతయ్యని అడిగాడు.

"ఏం సీతయ్యా! ఈమధ్య కనిపించడం లేదు...." అని.

"నాకూ అలాగే వుంటే ఈమధ్య పట్నంవెళ్ళి చూపించుకొస్తున్నా బాబు గోరు...." అన్నాడు సీతయ్య.

—పి. పెంచలయ్య (మహమ్మద్‌పురం)

మని రూఢి—చేసుకున్నా అతని మీద ఏదో అనుమానం తనకి ఎందుకు వస్తోంది!

దయ్యానికీ రమానాథ్‌కీ ఏమైనా సంబంధం ఉందా?

విచిత్రమైన మనస్తత్వం ఉన్న రమానాథ్ నిజంగా కామాక్షిని చంపాడా? అసలు చని పోయిన దెవరు?

దయ్యం అసలు మూర్తికే ఎందుకు కన పడుతోంది? రివాల్వర్ గుళ్ళు దయ్యానికి తగలకపోతే ఏ గోడకో తగిలి అక్కడే వుండాలికదా?

వసుంధరతో చెప్పాల్సినవన్నీ చెప్పి, చెయ్యాల్సిన పనులన్నీ జాగ్రత్తగా వివరిం చాడు రావ్‌జీ

"దయ్యం రమానాథ్‌కి కనపడలేదా? ఎప్పుడూ?"

"లేదు అసలువాడు నమ్మడు.... నేనూనమ్మే వాడినికాను ఇంతవరకూ.... పైగా నా పాపానికి దాని ప్రాణం తీసుకుందన్న తపనతో, నేరం చేశానన్న బావంతో నాలో ఏవేవో వింత అలో చనలు, భయాలూ, భ్రాంతులూ వస్తున్నాయం టాడు రమానాథ్.... 'జస్ట్ ఫర్‌గెట్ ఇట్' అంటాడు. అదేదో అంత సులువైనటు నాకు కావాల్సిందిప్పుడు మనశ్శాంతి.... మంచీ చెడూ తెలియని మోహావేశంలో నన్ను చూస్తే నాకే అసహ్యంవేస్తోంది. చేసినవానికి ఎలాగో ఓలా శిక్ష అనుభవించడమంటే ఇదేకాబోలు. నాకు కావాల్సింది స్వచ్ఛమైన, కాంతియుత మైన జీవితం.... ఈ కొంప ఎంతకో అంతకి అమ్మిపడేసి మరెక్కడికైనా పోవాలి....తొం

దరగ పడపడదంటున్నాడు రమానాథ్. నాబాధ వాడికెం తెలుసు!"

—రావ్‌జీ అలా అతనివంక చూస్తూ ఓ నిముషం వుండిపోయాడు.... కాని అతను కళ్ళు ఇంకేవో దృశ్యాల్ని చూస్తున్నాయి. వాళ్ళ మధ్య సంభాషణని ఊహించుకుంటున్నా డతను.

ఒక్క క్షణంలో రావ్‌జీ తేరుకుని "పదండి, పెరడు చూసివద్దాం" అన్నాడు.

"పెరటి వైపునుంచి గేటు లేనేలేదా, ఈ ఇంటికి?"

ఉంది.... కాని అది చాలా సంవత్సరాలుగా తెరవడమే లేదు. కారు ముందు గేటులో నుంచే పెస్తుట్టేన్నాను"

ఈ పక్క ఇల్లు ఎవరిది?"

"రమానాథ్‌దే"

రావ్‌జీ సాలోచనగా, సార్థకంగా చూశాడు వసుంధర వైపు.

"అవతల పక్క ఇల్లు ఎవరిది?"

"ఎవరో మార్వాడీది. ఆ ఇల్లు కొనాలని రమానాథ్ చాలా ప్రయత్నం చేశాడు. కాని పడలేదు. మనవాడి కంటే తెలివిగా మార్వాడి వ్యవహారం నడిపించి కొనేశాడు. రమానాథ్‌కి ఏ నాటికయినా ఆ ఇల్లు తనది చేసుకోవాలని ఆశ. పూర్ ఫెలో, పెళ్ళాం పిల్లలులేకపోయినా బోల్డు ఆశ వాడికి ఆస్తిమీద. ఏం చేసు కుంటాడో?"

కొన్నికొన్ని మనస్తత్వాలు చాలా విచి త్రంగా ఉంటాయి. దేర్ ఈజ్ నో కౌలింగ్ ఆఫ్ పికూల్యలియారిటీస్.... ఆ రివాల్వర్ ఓ సారి చూపిస్తారా? అదే కాదు మీ గన్ కూడా? ఇదేనా మీ డ్రయివర్ వుండేవాడని చెప్పారు. ఆ అవుట్ హౌస్"


వెలువడింది! ఆంధ్రుల అభిమాన రచయిత
సింహప్రసాద్
"డబ్బు"
(ఆంధ్రజ్యోతి వారపత్రిక సీరియల్)
వెల రు. 7—50
పుస్తకం ఖరీదు M.O. చేస్తే పోస్టేజి ఉచితం
శ్రీ కవితా పబ్లికేషన్స్
మ్యూజియంరోడ్డు, విజయవాడ—2.

డా॥ పి. వి. కె. రావ్ B.A.
వైద్యవిద్వాన్ వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్టు.
వివాహము వాయిదా వేయనవసరములేదు



హస్తప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలన. ములకు ఆయుర్వేదచికిత్స పోసుద్వారా చికిత్స కలదు.
రావూస్ క్లినిక్,
ట. ఓ. రోడ 10 01.
ఫోన్ : 700. —తెనాలి




శ్రీ బాలాజీ ఫర్నిచర్ సెంటర్
ఏలూరురోడ్ ✱ విజయవాడ-2
ఫోన్: 62936

మీ ఆరోగ్యానికి అత్యవసరం



JOHNSON
వాటర్ ఫిల్టర్
సోనో విజన్,
ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

అదే!"

"తాళాలు వేసేసి వున్నాయి. తియ్యండి, చూద్దాం"

"తాళాలు ఇంట్లో ఉన్నాయి"

"వసూ, నువ్వెళ్ళి ఆ గన్ అవీ చూడు. ఈయన చూపిస్తారు. వెళ్ళి తాళాలు తీసుకు రండి. నేనిక్కడే ఉంటా"

వాళ్ళిద్దరూ వెళ్లారు. రావ్‌జీ చుట్టూ కలియ చూశాడు. రమానాధ్ ఇంటివంక చూస్తూ అలా నుంచున్నాడు. మార్వాడీకి రమానాధ్‌కి వైరం వుందా? ఎంత వరకు? రమానాధ్ గోడ— అటు మార్వాడీ గోడ రెండూ తక్కువ ఎత్తే వున్నాయి.

పెదవులు బిగించి అటూ ఇటూ పచార్లు చేస్తుండగా మూర్తి తాళాలు తెచ్చాడు.

గదంతా దుమ్ము కొట్టుకుపోయి వుంది. కొన్ని నెలలుగా దానిని ఎవరూ తెరవలేదు.

"దయ్యాలకు తాళాలు అడ్డు వస్తాయా? ఆ దయ్యం నేరుగా ఈ గదిలోకే వెళ్ళిపోయిన ట్లనిపించింది"

"రమానాధ్—ఆ మార్వాడీ వీరిద్దరిలో మీకు శత్రువయ్యే అవకాశం ఎవరికుంది?"

"వాట్ ఎ కొశ్చన్! రమానాధ్ నాకు స్నేహితుడు. ఆప్తుడు అంతరంగికుడు. ఆ మార్వాడీకి నా ఇల్లుమీద కన్ను వెయ్యాల్సిన అవసరం లేదు"

"మీ డ్రయివర్?"

"వాడికి క్షణం తీరికఉండదు. వాడి వ్యాపారం, ఆరు టాక్సీలువాడికున్నాయ్.... వాడికి పెళ్ళాం పిల్లలు.... నాకు శత్రువెవరూ లేరని నా ఉద్దేశ్యం...."

"సరే! రమానాధ్ ఇంటిలో ఎవరుంటారు?"

"ఓ దూరపు బంధువు-ముసలామె పని వాళ్ళు.... వయసులోఉన్న వాళ్ళెవరూ ఆ ఇంట్లోలేరు అదే చిత్రం...."

"మీఇద్దరి స్నేహం ఎన్నాళ్ళనుంచి?"

ఒకటవ క్లాసునుంచి కలిసి చదువుకున్నాం. నామీద వాడికి చాలా అపేక్ష. నేనేకష్టంవచ్చినా వాడితో చెప్పుకోకుండా ఉండలేను. వాడూ అంతే"

"ఈ రోజు కరెంటుపోదు!"-వసుంధర అంటూ వచ్చింది గట్టిగా.

మూర్తి తెల్లబోయాడు.

"మీకు జ్యోతిషం తెలుసా?"

తెలుసు!" రావ్‌జీ అందుకున్నాడు. వసూ కే కాదు. నాకూ తెలుసు. ఈరోజు దయ్యం మళ్ళీవస్తుంది. కాని మీరు నాకు ఒకమాట ఇవ్వాలి.... కాదు ఆ రివాల్వర్, గన్ రెండూ.... అలాకాదు దయ్యం కనపడగానే మీరు ఆగిపోవాలి.... చేతిలో రివాల్వర్ గన్, ఏవీ తీసుకుని వెళ్ళకూడదు వెళ్ళారా.... ఆ తరువాత వాళ్ళా నేరానికి శిక్ష అనుభవించవలసి వస్తుంది"

"నేను మాటఇస్తున్నాను" మూర్తి నిశ్చయంగా చెప్పాడు.

ఎలావుంది?

—సాయికృష్ణప్రసాద్



ఉత్తుత్తి

'జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకము' అని ఆర్టిస్టును బోర్డు వ్రాయమన్నారు.
ఆ ఆర్టిస్టు ఇలా రాశాడు.
'జాతీయ ఉత్తుత్తి పంపిణీ పథకము'

—డా. ఎ.వి. సుబ్బారావు (చీరాల)

"అలా అయితే కామాక్షి ఉరి వేసుకుని ఎందుకు చస్తుంది?"

"అది నా పొరపాటుకాదు.... దానికి ఒక భర్తని చూసిపెళ్లిచేసేవాడిని నేనిక్కడ ఉంటే. రమానాధ్‌కి ఆ తెలివి తేటలులేక...."

"ఆల్ రైట్ ఊరుకోండి.... ఈ రాత్రికి మీరు సాహసయాత్రలేం చెయ్యకుండా ఉంటే రేపు మీకు దయ్యంబెడద వదులుతుంది ఎట్ లీస్ట్ వదులుతుందని నేననుకుంటున్నాను. పద వసూ...."

వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు.

మూర్తికి ఈ విషయం వాళ్ళతో ఎందుకు చెప్పానా అని బాధ అనిపించడం మొదలైంది.

-"సినిమా కెళదాంపద!" మూర్తి భార్యతో అన్నాడు.

"ఆ వచ్చినవాళ్ళెవరు? నాకేదో భయంగా ఉంది...." ఆమె తడబడింది..

"ఎవరయితేనేం.... రేపటివరకూ అడగకు. నేను చెబుతాగా.... పిల్లలేరీ?"

"ఆడుకోడానికి వెళ్ళారు...."

"సారీ! ఎవరి మానాన్న వాళ్ళం అలా తిరుగుతున్నాం.... నువ్వే ఒంటరిగా..."

"కొత్తగా మాటాడుతున్నారు!"

"మనిషికి వయసు పెరుగుతున్న కొద్దీ ఆలోచన పదునవుతుంది.... బాధ్యతలతో పాటు ఆరాటాలూ పెరుగుతాయి.... నువ్ క్షమించగలవా?"

"మీరు ఏం చేశారని?"

"ఏం చెయ్యలేదనే.... నీకు నేను ఏం చెయ్యలేకపోయాను...."

"నాకేదో భయంగా ఉందండి ..."

"అలా తిరిగివద్దాం పద...."

"వద్దు.... ఇంట్లోనే ఉందాం.... పనివాడూ





వెంట

"నన్ను చూస్తే ఎటువంటి ఆడదైనా వెంటపడాల్సిందే...." గొప్పగా చెప్పాడు గోపాలం. గిరితో.

"ఏం పుచ్చుకుని ?" తక్కున అడిగాడు గిరి.

-బి. మధు (కర్నూలు)

రాలేదు ఈ రోజు....ఇల్లు వదలి వెళ్ళడం నాకు...."

—మామూలుగా భోజనం చేశారిద్దరూ పిల్లలు ఇంటికి వచ్చాక. వాళ్ళ ఎదురుగా మాట్లాడే అవకాశంలేక ఆ విషయం గురించి ఇద్దరూ మౌనంగా ఉండిపోయారు.

—రాత్రి పదకొండవుతుండగా మూర్తి కిట్రెవ్ మీద కొచ్చారు.

రావ్‌జీకి ఈ రోజు దయ్యంవస్తుందని ఎలా తెలిసింది ?

వసుంధర 'ఈ రోజు కరెంటు పోదు' అనడంలో అంతర్యం ఏమిటి ?

అనవసరంగా తన గుట్టంతా రావ్‌జీతో చెప్పుకోడంలో తను పొరపాటే చేశాడా ? ఇందులో నిజంగా రావ్‌జీ చెయ్యగలిగినదేమిటి ?

తలనిండా ఆలోచనలు. ఆత్రుత. గదిలోని గోడ గడియారం అంత దగ్గరగా కొట్టుకుంటోంది మూర్తి గుండె.

"ఇంకా నిద్రపోలేదూ ? ఏం చేస్తున్నారిక్కడ ?"

"....ఆ ! నువ్ నిద్రపోయావ్....నాకు నిద్రరాలేదు...."

"అయితే కుర్చీలు వదేసుకుని ఇక్కడ కూచుందాం !"—లోపలకు వెళ్ళబోయింది ఆవిడ.

మొదటిసారిగా భార్యమీద అనుమానం వేసింది మూర్తికి—ఆ దయ్యానికీ....కొంపదీసి తన గుట్టు తెలిసిపోయిందా ఏమిటి ? రమానాధ్ ఎలాగూ కామాక్షి చనిపోయింది కదా అని తన భార్యతో తన రహస్యాన్ని చెప్పేశాడా ?

—అందుకే ఆమెలో ఏదో మార్పు కనపడుతోంది....

"చూడు ! ఈ ఒక్క రాత్రి నువ్ కిందకు వెళ్ళి పడుకో....నాకు దయ్యం బెడదలేదు.... కాసేపు పోయాక నేనూ కిందకు వచ్చేస్తా.... పిల్లలు ఒంటరిగా ఉన్నారు...."

ఆమె వెనక్కి తిరిగి వెళ్ళిపోతుంటే మరింత అనుమానం వేసింది మూర్తికి. ఆమె నడకకీ తను చూసిన దయ్యం నడకకీ పోలికఉంది.

తనలో మార్పు తీసుకురావడానికి తన భార్యే నాటకం ఆడుతుందా ? అందుకేనా రావ్‌జీ దయ్యాన్ని తుపాకీతో పేల్చవద్దని చెప్పింది ?

ఓ పావుగంట పోయాక క్రిందకు వెళ్ళాడు మూర్తి. ఆమె నిద్ర పోతోంది.

బయట తలుపు గడియవేసి మరీ మేడ ఎక్కాడు.

కామాక్షి చీర కట్టుకుంటోంది. గాజులు గలగలమని శబ్దం చేస్తున్నాయి....ఆ తరువాత పూలు ముడుచుకుని....మువాసన....అందెల చప్పుడు....తనవైపే వస్తోంది....

తక్కున లైటు వేశాడు. నాలుగు లైట్లూ వెలిగాయి.

ఒళ్ళు గగుర్పొడిచింది మూర్తికి.... అదే.... కామాక్షే....సందేహం లేదు. కొంతవరకూ వచ్చి తలదించుకుని నుంచుంది. ఏదేదో గుర్తు కొస్తోంది మూర్తికి.

తివ్వనవెళ్ళి మెట్లు దిగి పెరట్లోకి వెళ్ళాడు. అప్పటివరకూ అక్కడే నుంచున్న కామాక్షి వెనుదిరిగి మెల్లగా సాగిపోయింది.

సన్నగా ఏడుపు వినపడుతోంది.

"హలో ! మిస్టర్ మూర్తీ....దయ్యం కనపడిందా ?....అరెరె....అదేనా దయ్యం. అది కామినీ పిశాచం....దయ్యం కాదు"

మూర్తికి మతిపోయింది.

"ఒక్క క్షణం ఆలస్యమైపోయింది. లేకుంటే మీకూ కనపడేది...."

"కనపడుతుంది....ఇవాళ మరి వాన రాదు...." రావ్‌జీ గొంతు పెంచి అన్నాడు.

"వాట్ ?"

"అదిగో...."....ఆ ఆకారం వాళ్ళవంకే వస్తోంది.

మూర్తి పరిగెత్తబోతుంటే రావ్‌జీ అతన్ని పట్టుకున్నాడు.

భయపడవద్దు....ఈమె....రా ! కామినీ...."

ఆమె దగ్గరగా వచ్చింది....

"నన్ను మీరు నిన్ననే చూశారు....కాదు....ఇవాళే !" వసుంధర మేలిముసుగుతొలగించింది.

"మరి నేను చూసిన దయ్యం ?" ఆవేశంగా అడిగాడు మూర్తి. తన తెలివితేటలేమయిపోయాయి ? తన ధైర్యం ఏమయిపోయింది ? ఎవరు తనని ఇలా ఆట పట్టించింది ?

"మీ ఉమ్మడి స్నేహితురాలు....ఆటవెలది కామాక్షి ...రమానాధ్ 'కోరిక' మీద... ఈ ఇల్లు మీరు అమ్మే ప్రయత్నం చేయించడానికి పద కామినీ పోదాం....!" రావ్‌జీ వసుంధర చెయ్యి పట్టుకున్నాడు.

"ఒక్క సందేహం ! నారివాల్వర్ గుళ్ళు"

"ఖాళీలు—అని చెక్ చేశాక 'కరెంటు పోదు' అని చెప్పింది నాకు. ఆమెను వెనక్కి పిలవాలనే 'వానరాదు' అన్నాను నేను.... ఇవన్నీ సీక్రెట్స్....కోడ్....మీ పనివాడూ, కామాక్షీ పాత్రలు—రమానాధ్ దర్శకుడు.... మిగిలినది మీకే బోధపడు...."

లోపల నుంచి దబదబా శబ్దం....

"మీ భార్య మేలుకున్నట్టుంది వెళ్ళి...."

రావ్‌జీ, వసుంధర మసక చీకటిలో రమానాధ్ పెరటివైపు అదృశ్యమైపోయారు ❋




వరములు బలహీనత, గుప్తరోగములకు ఉత్తమ చికిత్స: సుఖదాంపత్య జీవితమునకు, సుఖదీర్ఘ దర్మవ్యాధులకు సంప్రదించండి. 40 సం॥ల అనుభవంగల ప్రఖ్యాత సెక్స్ వైద్యులు.

Dr. B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)

ప్రతినెల నెల్లూరు అజంతా లాడ్జిలో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు.

ఆశా క్లినిక్

విజయ టాకీసువద్ద, విజయవాడ-2.

డైరెక్ట్ ఇంటర్ (H.S.S.C.)

S.S.C. ఫెయిల్ అయినవారు పై పరీక్షలను మార్చి 1982లో వ్రాసి పాస్ అయి B.A./B.Com./B.Sc. కాలేజీలో రెగ్యులర్‌గా చదువవచ్చును గత సంవత్సరం పాసైనవారు ప్రస్తుతం B.A./B.Com. లు చదువు చున్నారు

వివరాలకు :

రావ్స్ ట్యుటోరియల్ కాలేజి

సూర్యాపేట, నల్లగొండజిల్లా-508213

(CA-710)